RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 83 పేజీలు - 08 గురువారం 19 ఫిబ్రవరి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక




## దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక


● తెలంగాణలో కేఆర్ సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీల స్థానాలు ఖాళీ ● మార్చి 16న ఎన్నికల నిర్వహణకు ఇసి రంగం సిద్ధం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 18:** దేశవ్యాప్తంగా 37 రాజ్యసభస్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఖాళీ కాబోతున్న రాజ్య సభ సీట్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం పది రాష్ట్రాల్లో సుమారు 37 రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నా యి. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నది. మిగతా2లో...

## పట్టణాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం

● గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం ● నెట్ జీరో స్టేట్ గా తెలంగాణ... ● అందుకే క్యూర్, ప్యూర్, రేర్ విభజన

● ముంబయి క్లైమెట్ వీక్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి




**తొలి అక్షరం/ముంబయి,ఫిబ్రవరి 18:** గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీకి తాము ప్రోత్సాహిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్‌సెట్‌లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిర శక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలు కొనసాగిస్తు న్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణ మైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. దేశ పట్టణాభివృద్ధికి సంబంధించిన సదస్సులో మాట్లాడడం తనకు సంతోషంగా ఉందన్నారు. 2047 లక్ష్యాన్ని అర్థం చేసుకోవాలంటే 1947 నుంచి భారత అభివృద్ధి ప్రయాణాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం తొలి నాలుగు దశాబ్దాల్లో దేశంలో ప్రధాన ప్రాధాన్యతలు విద్యా వ్యవస్థ, నీటిపారుదల రంగాలేనని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటి,ఐఐటెం,ఐఐఎస్‌సి వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, మిగతా2లో...

## విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

●ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి ●ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సిఎం, డిప్యూటి సిఎం



**తొలి అక్షరం/విశాఖపట్నం,ఫిబ్రవరి 18:** దేశ తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలకపాత్ర అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సముద్ర వాణిజ్య ంలో సైతం నేవీ సుస్థిరత తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విశాఖపట్నం తీరం వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతోపాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దు ల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొ ని.. ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన

మిగతా2లో...

## దళిత నాయకుడు బాల్క అరెస్టు దుర్మార్గం

- కాంగ్రెస్ అక్రమాలను ఎదరించినందుకు అరెస్టా
- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 18:** క్యాతనపల్లిలో కాంగ్రెస్ అప్రజాస్వామిక, అహంకార చర్యల ను అడ్డుకున్నందుకు మాజీ శాసన సభ్యులు, దళిత నాయకుడు బాల్క సుమన్‌ను అరెస్టు చేసి

మిగతా2లో...




## విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

● యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు ● సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల నిరంతర పరిశీలన ● లక్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం ● సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి ● దేశంలో నే మోడల్ గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ● ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం



## ఎఐ సమ్మిట్ కోసం భారత్‌కు సుందర్ పిచాయ్

ప్రధాని మోడీతో భేటీ అయినట్లు వెల్లడి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 18:** సాంకేతిక ప్రపంచంలో భారత్ తన ముద్ర వేస్తోంది. ఇందులో భాగం గా.. గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ బుధవారం న్యూఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ప్రధాని మోదీ-సుందర్ పిచాయ్ మధ్య జరిగిన ఈ సమావేశం ప్రధానంగా కృత్రిమ మేధ, డిజిటల్ మౌలిక సదుపాయాల

మిగతా2లో...

## పారంభమైన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్

ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి

33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారులు భాగస్వామ్యం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 18:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న '4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026' సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ క్రీడా జ్యోతిని అందించగా, డీజీపీ దానిని వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని క్రీడాకారులు, మిగతా2లో...

## రంజాన్ మత సామరస్యానికి ప్రతీక

- శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,18:** పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ మైన సందర్భంగా తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమ ణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఆధ్యాత్మి కతను పెంపొందించడంతో పాటు క్రమ శిక్షణను పెంచుతాయ న్నారు. లౌకిక వాదం, మత సామరస్య పరిర క్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని సీఎం అన్నారు. ముస్లీం సోదరులు రంజాన్ మాసం సంతోషంగా జరుపుకొని, అల్లా దీవెనలు పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## ధరణి దోపిడిపై ఉక్కుపాదం



తీగలాగితే డొంక కదిలినట్లుగా ధరణి వ్యవహారం

అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు

కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 18:** తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాం÷–రతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్పష్టం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో బుధవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని , భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్‌లు డిలిట్ మిగతా2లో...

# ధరణి దోపిడిపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూలావాదేవీల సమాచారం లభించకుండా చేశారని ,ఫోరెన్సిక్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ నిర్వహించలేదన్న విషయం బహిర్గతమైందని, ఈ నేపథ్యంలో తక్షణమే ధరణి పోర్టల్ పై కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ నిర్వహణా బాధ్యతను టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించడం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచనల మేరకు ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి రావలసిన స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తా మని, తప్పుచేసినవారు ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వానికి రావలసిన ప్రతిపైసాను వసూలు చేస్తామన్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో అలాంటి పొరపాట్లు జరగకుండా ఏ చిన్న లోపానికి తావులేకుండా అధికారుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా ప్రజలకు ఫ్రెండ్లీగా ఉండేలా భూభారతి పోర్టల్ ను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజల భూముల విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, ధరణి పేరుతో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికితీస్తామని, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో నిర్వహించిన విధంగానే మిగిలిన జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ , సిఎం ఆర్ వో మందా మకరంద్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ డిఐజి సుభాష్, ఎస్‌బి ఎస్పీ సింధు శర్మ, సైబర్‌క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, హోంశాఖ సలహాదారు పి. శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. 1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం , సాఫ్ట్ వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందని అన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలు సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్ వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయని అన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. అయితే, ఈ టెక్ పురోగతిలో తయారీ రంగం ఎక్కువగా అవకాశాలు కోల్పోయినట్లు అభిప్రాయపడ్డారు. కోవిడ్ అనంతరం ప్రభుత్వాల దృష్టికోణం మారిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయని అన్నారు. ఏ ఆర్థిక వ్యవస్థకైనా విద్యుత్ ఉత్పాదక వనరులే అసలైన కరెన్సీ అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగం అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని అన్నారు. రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను క్యూర్,ప్యూర్, రేర్ జోన్‌లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా ప్రకటించగా, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశిరచినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి చైనా ప్లస్ 1 కు ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ విద్యుత్ వినియోగంపై ముఖ్యమంత్రి గణాంకాలను వెల్లడించారు. హైదరాబాద్ మెట్రోను ప్రస్తుత 71 కి.మీ. నుంచి 200 కి.మీ. పైగా విస్తరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలను కోర్ అర్బన్ ప్రాంతం నుంచి పెరి అర్బన్ జోన్‌లకు తరలిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా మూసీ నది పునరుద్ధరణ, సరస్సులు, చెరువుల సంరక్షణ, వాటర్ గ్రిడ్, వనరుల నిర్వహణ ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. హైడ్రా రూపంలో పర్యావరణ రక్షణకు ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వాతావరణ ప్రమాదాలను తగ్గించి నగరాన్ని సురక్షితమైన, వేగంగా అభివృద్ధి చెందే నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. తెలంగాణను మొత్తం దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 18:** రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బ్జడెట్ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బ్జడెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బ్జడెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబం లా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకు రావాలని వాటిని కంట్రోల్ రూమ్ కు అను సంధానం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ ప్రక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాల అద్దెలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ బిల్డింగుల మరమ్మతు బిల్లులు ఉంటే వెంటనే పంపాలని వెనువెంటనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్ ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించాలని నీటిపారుదల శాఖ సమావేశంలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సూచించారు. వరి స్థానంలో పామ్ ఆయిల్, పప్పు ధాన్యాలు సాగు చేస్తూ, పంట నిలువల స్టోరీ ఈ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రభుత్వం బీసీ లకు బ్జడెట్‌లో ప్రాధాన్యత కల్పిస్తుంది.

# 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్య సాధనలో కీలకంగా లైఫ్ సైన్సెస్

**దేశ జీడీపీలో మన వాటాను 10 శాతానికి పెంచేందుకే**

**తెలంగాణ రైజింగ్ 2047'కు శ్రీకారం**

**బయో ఏషియా 2026 ముగింపు వేడుకలో మంత్రి శ్రీధర్ బాబు**




**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 18:** తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ పవర్‌హౌస్‌గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కేవలం రెండేళ్లలోనే రూ. 73,360 కోట్ల పెట్టుబడులు ఆకర్షించి, లక్ష ఉద్యోగాలను సృష్టించామని వివరించారు. బుధవారం హైటెక్స్ లో 'బయో ఏషియా 2026' సదస్సులో భాగంగా 'తెలంగాణ రైజింగ్ 2047: బిల్డింగ్ ఏ వరల్డ్ క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకో సిస్టం' పేరిట నిర్వహించిన ముగింపు వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతోనే ప్రజలు, నిపుణుల భాగస్వామ్యంతో 'తెలంగాణ రైజింగ్ 2047'కు శ్రీకారం చుట్టామన్నారు. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనే లక్ష్య సాధనలో కీలక పాత్ర పోషించేలా లైఫ్ సైన్సెస్ రంగం ఎకో సిస్టంను మరింత బలోపేతం చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నా మన్నారు. అందులో భాగంగానే.... తెలంగాణ నెక్స్ట్ - జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీ తెలంగాణ లైఫ్ సైన్సెస్ స్కూల్, 1బయో ఇంక్యుబేటర్, జీనోమ్ వ్యాలీ విస్తరణ, ఫార్మా విలేజెస్, తెలంగాణ లైఫ్ సైన్సెస్‌ను మరింత బలోపేతం చేసేందుకుప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ భాగస్వామ్యం, నైపుణ్యం కలిగిన మానవ వనరుల తయారీకి శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2,000కు పైగా లైఫ్ సైన్సెస్ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, జాతీయ ఫార్మా ఉత్పత్తుల్లో మూడో వంతు, ఎగుమతుల్లో అయిదో వంతు వాటా తెలంగాణదే కావడం మనకు గర్వకారణమన్నారు. ఈ ఏడాది సదస్సులో సనోఫీ, ఒపెల్లా , వ్యాక్సిండో యానిమల్ హెల్త్, ట్రైడెన్స్, ఆర్‌ఎక్స్ ప్రొపె÷-లలెంట్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు ముందుకొచ్చాయన్నారు. బ్రిటన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, జపాన్, యూకే తదితర దేశాల నిపుణులతో లైఫ్ సైన్సెస్ రంగంలో రాబోయే రోజుల్లో ఎదురయ్యే సవాళ్లు, అనుసరించాల్సిన వ్యూహాలపై నిర్వహించిన ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశాలు తెలంగాణ బ్రాండ్ ను మరింత విశ్వవ్యాప్తం అయ్యేందుకు దోహదం చేస్తాయన్నారు. 'బయో ఎకానమీ' రంగంలో మూడో అతిపెద్ద శక్తిగా ఎదగడానికి భారత్ కు ఉన్న అవకాశాలు, తెలంగాణ పాత్రపై చర్చించి... ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసేందుకు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌తో కలిసి ప్రత్యేక చర్చా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈసారి ఫార్చ్యూన్ 500 కంపెనీల ప్రతినిధులతో పాటు దేశ విదేశాల నుంచి మొత్తం 4,394 మంది ప్రతినిధులు హాజరయ్యారన్నారు. కొత్త పెట్టుబడులు, భాగస్వామ్యాల కోసం 4వేలకు పైగా అత్యున్నత స్థాయి బిజినెస్ టూ బిజినెస్ సమావేశాలకు ఈ ఏడాది సదస్సు వేదికగా నిలిచిందన్నారు. లైఫ్ సైన్సెస్ రంగాన్ని తమ ప్రభుత్వం కేవలం వ్యాపారంగా మాత్రమే చూడటం లేదని, ఒక సామాజిక బాధ్యతగా చూస్తున్నామన్నారు. అన్ని రకాలుగా పారిశ్రామికాభివృద్ధికి అనుకూలంగా ఉన్న రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

# దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సంఘం షెడ్యూల్ వివరాలను విడుదల చేసింది.తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్ రెడ్డి, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ స్థానాలు ఖాళీ కానున్నాయి. ఏప్రిల్ 9వ తేదీన ఆ ఇద్దరి పదవీకాలం ముగియనున్నది. ఇక మహారాష్ట్ర నుంచి అత్యధికంగా ఏడు మంది రాజ్యసభ ఎంపీలు తమ పదవీ కాలాన్ని ఏప్రిల్ 2వ తేదీన పూర్తి చేసుకోనున్నారు. దీంతో ఆ రాష్ట్రానికి చెందిన ఆ ఏడు స్థానాలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఒడిశాలో నలుగురు , తమిళనాడులో ఆరుగురు, బెంగాల్‌లో అయిదుగురు, అస్సాంలో ముగ్గురు , బీహార్‌లో అయిదుగురు, ఛత్తీస్‌ఘడ్, హర్యానాల్లో ఇద్దరేసి, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకరి సీటు కోసం ఎన్నికలు నిర్వహించనున్నారు. 37 మంది రాజ్యసభ సభ్యులు ఏప్రిల్‌లో రిటైర్ కానున్నారని, వారి స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. ఎన్నికల షెడ్యూల్‌కు చెందిన నోటిఫికేషన్ ఫిబ్రవరి 26వ తేదీన రిలీజ్ చేయనున్నారు. మార్చి 5 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రా చేసుకోవచ్చు. 16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్ జరుగుతుంది. ఆ రోజే సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుంది.

# విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

(మొదటి పేజీ తరువాయి)

45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధనా నౌకలు 9 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొనసాగుతోంది. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేరుగా వీక్షించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. ఐఎన్‌ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ప్రయాణిం చారు. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ.. తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు 7 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి.

# ఎఐ సమ్మిట్ కోసం భారత్‌కు సుందర్ పిచాయ్

(మొదటి పేజీ తరువాయి)

చుట్టూ సాగినట్లు సమాచారం. భారత్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో పాల్గొనేందుకు ఆయన భారత్‌కు చేరుకున్నారు. సుందర్ పిచాయ్ ఈ శిఖరాగ్ర సమావేశంలో 20న కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ సందర్భంగా సుందర్ పిచాయ్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ కోసం భారత దేశానికి తిరిగి రావడం ఆనందంగా ఉంది. ఎప్పటిలాగే చాలా మంది మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నారు' అంటూ రాసుకొచ్చారు. ఈ సదస్సులో 110కి పైగా దేశాలు, 30 అంతర్జాతీయ సంస్థలు పాల్గొంటున్నాయి.

# పారంభమైన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు కలిసి ఆలపించగా మైదానమంతా రాష్ట్ర స్ఫూర్తితో మారుమోగింది. పోలీస్ లాంఛనాల మధ్య డీజీపీ గన్ ఫైర్ చేసి, గాలిలోకి బెలూన్లు ఎగురవేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా డీజీపీ డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా కార్యక్రమానికి హాజరైన వారందరినీ అభినందించారు. ఇటీవల రాష్ట్రంలో గ్లోబల్ సమ్మిట్, అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లు, గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల బందోబస్తు మరియు సమ్మక్క-సారక్క జాతర వంటి కీలక బాధ్యతలను పోలీసులు అత్యంత నిబద్ధతతో నిర్వహించారని కొనియాడారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. పోలీసులు వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. క్రీడలు మనలోని నాయకత్వ లక్షణాలను తట్టి లేపడం తో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పథకాలు సాధించడం కంటే కూడా మంచి స్నేహితులను సాధించడం గొప్ప అన్నారు. మహిళా పోలీసుల ప్రాతినిధ్యం ప్రతి విభాగంలోనూ పెరగాలని, ప్రతిభతో పాటు నాయకత్వ లక్షణాలను చాటుకోవాలని సూచించారు. గెలుపోటముల కంటే క్రీడాస్ఫూర్తి, ఐక్యత మరియు పరస్పర గౌరవం ముఖ్యమని, ఇదే స్ఫూర్తిని వృత్తిలోనూ ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.

# దళిత నాయకుడు బాల్క అరెస్టు దుర్మార్గం

(మొదటి పేజీ తరువాయి)

నిర్బంధించడాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. క్యాతన్ పల్లిలో బీఆర్ఎస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చినా కూడా కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని పరిహసించిన తీరు చూసి యావత్ తెలంగాణ అసహ్యించుకుంటున్నదని అన్నారు. అధికార బలం, పోలీసు బలం, ధన బలంతో చట్టాలను తుంగలో తొక్కడం కాంగ్రెస్ అరాచక వైఖరికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. రాష్ట్రమంతా కాంగ్రెస్ మార్కు గూండాగిరి రాజ్యమేలుతున్నది. మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ మురుగు రాజకీయాల వాసన కమ్ముకున్నది. హంగ్ వచ్చిన చోటల్లా ప్రతిపక్ష నాయకులను సంత భేరం చేస్తూ, కిడ్నాపులకు తెగబడుతూ ప్రజా తీర్పును కాలరాస్తున్న తీరుకు నిదర్శనాలు ఎన్నోనని అన్నారు. జనగాంలో దళిత మహిళా కౌన్సిలర్ బీఆర్ఎస్‌కు మద్దతుగా చెయ్యి ఎత్తితే రిటర్నింగ్ ఆఫీసర్ సాక్షిగా కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని సమాజం కళ్లారా చూసిందని వెల్లడించారు. తమ కళ్ళెదుట ఒక దళిత మహిళా నాయకురాలిపై కాంగ్రెస్ నాయకులు దాడికి తెగబడితే అధికారులు, పోలీసులు కళ్లప్పగించి చోద్యం చూశారే తప్ప అడ్డుకోలేదని అన్నారు. ఒక్క క్యాతనపల్లే కాదు తొర్రూరు, జనగాం, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్ సహా హంగ్ వచ్చిన ప్రతి చోటా ప్రజా తీర్పును గౌరవించకుండా చైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో దక్కించుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో భూములను కబ్జా చేసినట్లే, రాజకీయ పీఠాలను కూడా కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. బాల్క సుమన్ ను భేషరతుగా విడుదల చేయాలని, ప్రజాస్వామిక వాతావరణంలో క్యాతన్ పల్లి చైర్మన్ ఎన్నిక జరిగేలా బాధ్యత వహించాలని ఎన్నికల కమిషన్ ను డిమాండ్ చేశారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు

- ఆన్‌లైన్ ద్వారా నమోదు ప్రక్రియ ప్రారంభం
- స్పెషల్ కమిషనర్ ప్రియాంక వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 18:** రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ జి ఓ ఎం ఎస్ నెం. 252 ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, ఫ్రీ ల్యాన్సర్ మరియు వెటరన్ జర్నలిస్టులు అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి సమాచార శాఖ ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించామన్నారు. సమాచారశాఖ వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ నెల 9వ తేదీ నుండి దరఖాస్తు లను ఆ÷-లనైన్ లో తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రిడిటేషన్ దరఖాస్తు మరియు జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, దరఖాస్తు చేసుకునే సమయంలో ఏదైన టెక్నికల్ సమస్యలు ఉత్పన్నమైతే సమాచార శాఖ మీడియా రిలేషన్ విభాగంలో ఈ నెంబర్ 9154170881కు కార్యాలయం పని వేళలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటలలో సంప్రదించవచ్చునని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రజలు సర్వత్ర చర్చించుకుంటున్న మున్సిపాలిటీ నూతన చైర్మన్ ప్రగతి

**ఆమెకి రాజకీయ అనుభవం ఉందా అసలు వారి కుటుంబ నేపథ్యం ఏంటి**

**అంటే 100'/, అనుభవం ఉంది చైర్మన్ పదవికి అర్హురాలు అని చెప్పాలి**

**చిన్ననాటి నుండి రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబంలోనే పుట్టి పెరిగింది**





**తొలి అక్షరం/మరిపెడ ఫిబ్రవరి 18:** మరిపెడ మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నిక అయినటువంటి వీసారపు ప్రగతి భర్త వీసారపు శ్రీపాల్ రెడ్డి ప్రగతి తండ్రి టేకుల యాదగిరి రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ అనంతరం తొర్రూర్ మార్కెట్ చైర్మన్ గా, తల్లి టేకుల సుశీల పెదనాగారం గ్రామ సర్పంచ్ గా (ఏకగ్రీవం), లిలినరసింహుల పేట మండల ఎంపీపీగా (ఏకగ్రీవం) పనిచేశారు.వీసారపు ప్రగతి 2020లో. మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్ గా (ఏకగ్రీవం), పనిచేసే ప్రస్తుతం మరిపెడ మున్సిపల్ చైర్పర్సన్ గా ఎన్నికయ్యారు.భర్త వీసారపు శ్రీపాల్ రెడ్డి విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి మున్సిపాలిటీ కేంద్రంలో విద్యా సంస్థలు (1996లో వివేకానంద ఉన్నత పాఠశాల, 2011లో రెయిన్బో గ్లామర్ స్కూల్) స్థాపించి 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోని అనేక మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చి దిద్దిన అపార అనుభవం, ప్రస్తుతం జేజే బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు చేసి వ్యాపార రంగంలో రాణిస్తున్నారు. అదేవిధంగా మూడు సంవత్సరాలు లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా అనేక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు మండల స్థాయిలో జరిగే ప్రతి సేవ కార్యక్రమాలలో ముందుండేవారు. తను స్వతహాగా రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని రావడంతో పాటు అన్ని రంగాల్లో అనుభవం, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామ చంద్రు నాయక్, పార్టీ నాయకత్వానికి అనుకూలంగా ఉండడంతో పార్టీ అధిష్టానం వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డిని గుర్తించి మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ పీఠాన్ని కట్టబెట్టింది.అన్ని విధాల అనుభవం కలిగిన వ్యక్తి మరియు చదువుకున్న వ్యక్తి చైర్ పర్సన్ కావడంతో మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపో తుందని మున్సిపాలిటీలో ఉన్నటువంటి ప్రజలు కోరుకుంటున్నారు

# కృష్ణవేణి అంటేనే విజయాల బ్రాండ్...

- **99.91 పర్సంటైల్‌తో గ్రాండ్...**
- **అత్యున్నత స్థానమే కృష్ణవేణి ట్రెండ్...**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** మెయిన్స్ లో సత్తా చాటిన కృష్ణవేణి జూనియర్ కాలేజీ విద్యార్థులు.కాలేజీ లో క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన అంకితభావం వల్లే అద్భుతమైన విజయం సాధ్యమైందని హన్మకొండ ప్రిన్సిపాల్ తోట రామకృష్ణ ప్రసాద్ తెలిపారు.జేఈఈ మెయిన్స్ 2026 సెషన్-1లో కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి విజయాన్ని సాధించారు. దేశవ్యాప్తంగా జరిగిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు ఎ.శిశిర్ సాల్ (260310193443)99.91 పర్సంటైల్,ఇ. హర్షిత్ (260310013772)99.79 పర్సంటైల్, వి ఎస్ ఎస్ లక్ష్మి (260310337919)99.72 పర్సంటైల్, ఎ. మోక్షిత(260310604887) 99.68 పర్సంటైల్, జే చరణ్ తేజ్(260310660974)99.11 పర్సంటైల్ , ఎం. వెంకటేశ్వరు (260310674419)99.01 పర్సంటైల్, సాధించారని తెలిపారు.98పర్సంటైల్, 97పర్సంటైల్ ఎక్కువ గా సాధించారని తెలుపుతూ విజయకేతనం ఎగురవేసిన మా విద్యార్థులకు,వెన్నంటి నిలిచిన అధ్యాపకులకు శుభాకాంక్షలు"తెలుపుతూ అద్భుతమైన పనితీరును ప్రదర్శించి జాతీయ స్థాయిలో అర్హత సాధించారు. ఎన్ఐటీలు, ట్రిబుల్ ఐటీలు,అగ్రశ్రేణి బ్రాంచ్ లలో సీట్లు పొందడంతో పాటు వారు ఐఐటీ ఎంట్రన్స్ జేఈఈ అడ్వాన్స్ లో కూడా అద్భుతంగా అర్హత ఫలితం సాధ్యమైందని వారు వెల్లడించారు. భవిష్యత్తులో ఐఐటీలలో సీట్లు సాధించి దేశానికి సేవ చేయడమే వారి లక్ష్యం అని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ స్పష్టం చేశారు అనంతరం మాట్లాడుతూ... 34 సంవత్సరాల క్రితం కొత్తగూడెంలో స్థాపించబడిన కృష్ణవేణి జూనియర్ కాలేజ్ అత్యుత్తమైన ఫలితాలతో ప్రభంజనాన్ని సృష్టిస్తూ హనుమకొండలో గత 12 సంవత్సరాల నుండి అద్భుతమైన ఫలితాలను సాధిస్తుందని గత ఐపిఈ లో 996 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ముందంజలో నిలిచిందని సగర్వంగా తెలిపారు. "ఈ ఫలితాలు మా విద్యార్థుల క్రమశిక్షణ, నిరంతర సాధన, పట్టుదల వారి లక్ష్యాలను సాధించడంలో చూపిన అంకితభావానికి నిదర్శనమని కళాశాల సాధించిన ఈ విజయానికి కృషి చేసిన మా బోధనా బృందానికి ఎల్లప్పుడూ మాకు మద్దతు ఇచ్చిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రిన్సిపాల్,బోధనా సిబ్బంది,తల్లితండ్రులు మరిన్ని విజయాలే మా లక్ష్యం అన్నారు.కళాశాల అధ్యాపకులు,స్నేహితులు సంతోషం వ్యక్తం చేశారు.బోధనా సిబ్బంది కృషి, ప్రిన్సిపాల్ , క్రమశిక్షణతో కూడిన తయారీ, నిరంతర ప్రిన్సిపాల్ మద్దతుతో విద్యార్థుల సాధన,గురువుల మార్గదర్శకత్వం, ప్రత్యేకంగా అంకితభావంతో విజయం సాధించారని డైరెక్టర్ తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ అద్భుతమైన విజయం సాధ్యమైందని సంతోషం వ్యక్తం చేసిన యాజమాన్యం విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందించింది.

# ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు: హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** పదో తరగతి,ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్,పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లు,నిర్వహణ అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరీక్షా సమయానికి ముందే విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని,అందుకు విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు.పరీక్షా సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని,అవసరమైన చోట్ల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.జిల్లాలో 52 సెంటర్లలో మొదటి సంవత్సరం విద్యార్థులు 18,590 మంది పరీక్షలు రాయడం జరుగుతుందని,అదేవిధంగా 20004 మంది విద్యార్థులు రెండవ సంవత్సరం పరీక్షలు రాయడం జరుగుతుందని పేర్కొన్నారు.అందుకుగాను పరీక్షా కేంద్రాలలో శానిటేషన్,త్రాగునీరు,తదితర సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రతి సెంటర్లో రెండు నుంచి మూడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి సెల్ ఫోన్లు అనుమతించబడవని అంతేకాకుండా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా సాగేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పరీక్ష సమయానికి ముందు కస్టోడియన్ అధికారులు పోలీసు వారి సహకారంతో పరీక్షా కేంద్రాలకు ప్రశ్న పత్రాలు పంపడం జరుగుతుందని అన్నారు.మార్చి 14 నుండి నిర్వహించే ఎస్ ఎస్ సి వార్షిక పరీక్షలకు జిల్లాలో 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు జరిగిందని 12 079 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఆయా పరీక్ష కేంద్రాలు మౌలిక వసతులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# అనధికారిక సిజేరియన్ ఆపరేషన్లు,లింగ నిర్ధారణ పరీక్షలకు కట్టుదిట్టమైన చర్యలు

- **వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం**





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డా. సత్య శారదా అధ్యక్షతన వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది.సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. సాంబశివరావు,డిప్యూటీ డీఎంహెచ్‌వోలు,ప్రోగ్రాం అధికారులు,వైద్యాధికారులు, సిబ్బంది హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ప్రతి సిబ్బంది బయోమెట్రిక్ విధానం ద్వారా సమయపాలన పాటిస్తూ విధులకు హాజరై ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు అవసరమైన పరీక్షలు, చికిత్సలు, వైద్య సలహాలు సమగ్రంగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.సంక్రమిత,అసంక్రమిత వ్యాధుల నివారణ,మాతాశిశు సంరక్షణ,రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం,కిశోర ఆరోగ్య కార్యక్రమం తదితర పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.ప్రభుత్వ వైద్య సంస్థల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనధికారిక సిజేరియన్ ఆపరేషన్లు,గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వైద్య రంగంలో పారదర్శకత,నాణ్యత,ప్రజలకు సులభ ప్రాప్తి లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. సాంబశివరావు మాట్లాడుతూ,కలెక్టర్ ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తూ,విధి నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డా. ప్రకాష్,డా. కొమురయ్య,ప్రోగ్రాం అధికారులు డా. ఇగ్బత్ అహ్మద్,డా. సరిత,డా. ప్రసన్నలక్ష్మి,డా. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గా అమ్మవారి దేవాలయంలో మహా వైభవం

**- పునఃప్రతిష్ఠతో ఆధ్యాత్మిక కాంతి విరాజిల్లుతోంది**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఫిబ్రవరి 18:** నిజాంపేట బస్టాప్ సమీపంలోని శ్రీ కనకదుర్గా అమ్మవారి దేవాలయంలో మహా వారాహి, మహా సరస్వతి, మహాలక్ష్మి, శాంతి, యోగిని అమ్మవారులతో పాటు గణపతి, ఉమామహేశ్వర స్వామి విగ్రహాల పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి.ఆలయ చైర్మన్ కొలను శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు శ్రీ సత్యం స్వామి, ఉప అర్చకులు శాండిల్య సమన్వయంతో వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ప్రతి పౌర్ణమి చండీ హోమం, ప్రతి మూలా నక్షత్రానికి గర్భగుడిలో ప్రత్యేక అభిషేకాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తుతున్నాయి.మంగళవారాల్లో సుబ్రహ్మణ్య స్వామి అభిషేకం, మూలా నక్షత్రంపంచమివసంత పంచమి రోజుల్లో అక్షరాభ్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.ఇప్పటికే ఈ దేవాలయం పరిసర ప్రాంతాల్లో అరుదైన ఆధ్యాత్మిక క్షేత్రంగా గుర్తింపు పొందుతోంది.

## అలసత్వం వహిస్తే కఠిన చర్యలు: అదనపు కలెక్టర్ ఎన్. రవి



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి కమలాపూర్ లోని బఫర్ గోదాంను బుధవారం తనిఖీ చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్స్ కి వెళ్లే రైస్ లో అక్కడక్కడ బ్రోకెన్ రైస్ వస్తున్నాయని,వీటిపై కంప్లైంట్ వస్తున్నాయని ఇలాంటి కంప్లైంట్ మళ్ళీ రాకుండా చూసుకోవాలని అన్నారు.గోదాం నిర్వహణ,ఉద్యోగుల పని తీరు గురించి తెలుసుకొని పలు సూచనలు చేయడం జరిగింది.ఎలాంటి కంప్లైంట్స్ రాకుండా చూసుకోవాలని సూచించారు.ప్రజా పంపిణీ విధానం,అంగన్ వాడి కేంద్రాలకు,హాస్టళ్లకు సరఫరా అయ్యే బియ్యం కాబట్టి సక్రమంగా నిర్వహిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,ఎలాంటి అలసత్వం వహించకూడదని హెచ్చరించడం జరిగింది.ఏమైనా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి వాజిద్ అలీ,సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్,తహసీల్దార్ సురేష్ కుమార్,సివిల్ సప్లై డీటీ వేణుగోపాల్,సదానందం,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని సన్మానించిన బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి

**తొలి అక్షరం:వలిగొండ, ఫిబ్రవరి, 18:** మున్సిపల్ ఎన్నికల్లో బీసీ వర్గాలకు ప్రాధాన్యత కల్పించి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతగా, బీసీ సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువా కప్పి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.బీసీ వర్గాల అభివృద్ధికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని సాయిని యాదగిరి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా బీసీలకు మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్ని వర్గాల అభివృద్ధే తన లక్ష్యమని, బీసీల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బీసీ సంగం నాయకులు స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు..



## నూతన నర్సరీ పనులను ప్రారంభించిన బంజరపల్లి సర్పంచ్ రమేష్ రాథోడ్





**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరు పల్లి గ్రామం లో నూతనంగా నర్సరీ మొక్కల పెంపకాన్ని ప్రారంభించడం జరిగింది. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్న నినాదంతో ఊరంతా మొక్కలను నాటే పెంచే మహా వృక్షాలుగా చేయడమే ఉద్దేశ్యంగా నర్సరీని సర్పంచ్ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర సుజాత- రాజు,వాగ్యనాయక్ తండా సర్పంచ్ భూక్య బాజు మిట్టు వాగ్య నాయక్ తండ, ఉప సర్పంచ్ బోడ భీమన్న మరియు వార్డ్ మెంబర్లు భూక్యా మౌనిక, రాజు రాథోడ్, మహేశ్వరి రాజు జనగాం వెంకటేశ్వర్లు తీర్నల్ మహమ్మద్ రఫీ పొన్నాల కృష్ణ పొన్నాల విజయ్, మాచర్ల భాస్కర్ మాదాసు విక్రమ్, ఒర్రే బాబు ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్ మరియు టి ఎ సురేందర్ మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆంగుతు ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న చెరువు ముందు తండ గ్రామ పంచాయతి సర్పంచ్ కున్సోత్ మంగమ్మ- శ్రీనివాస్



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 18:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలము చెరువు ముందరి తండా గ్రామపంచాయతీ పరిధి గల గాంగ్య తండాలో ఆంగోతు లాల్సింగ్ -ఆశ వారి తృతీయ కుమార్తె గారైన ఆంగోతూ పూజ ఎంగేజ్మెంట్ కు హాజరై ఆశీర్వదించిన చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునసోతు మంగమ్మ- శ్రీను ఉప సర్పంచ్ మూడు మంగమ్మ -రాజేందర్ వార్డ్ మెంబర్ సరోజ మరియు ఆంగోతు మాలమ్మ, గుగులోతు శ్రీను, పాల్య సురేష్- సునీత, రజిత తదితరులు పాల్గొన్నారు.


## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 18;**అనారోగ్యంతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మిత్రులు సరైన నిర్వచనాన్ని అందించారు. రామన్నపేట మండల కేంద్రానికి చెందిన గురుకు శివప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న రామన్నపేట ప్రభుత్వ పాఠశాల 2006-07 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ.22,000 సేకరించిన నగదును బుధవారం మృతుని దశదినకర్మ రోజు కుటుంబ సభ్యులకు అందజేశారు.

## రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

### - రెబ్బాసు రాములు నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 18:** నియోజకవర్గ సాధన సమితి సమావేశం ఫిబ్రవరి 21 శనివారం రోజున రామన్నపేటలో గల అతిథి బంగ్లాలో జరుగును.కమిటీ నాయకులు ప్రతి ఒక్కరు సమయాన్ని కేటాయించి ఉదయం 10:30 గంటలకు తప్పక రాగలరు.అధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య,కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్.ఎంపీ ఎమ్మెల్యేకు వినతి పత్రాలునియోజకవర్గ పోరాట దీక్షలురాష్ట్ర మంత్రులు ముఖ్యమంత్రులు వినతిపత్రం .రామన్నపేట లో మహాధర్నా ఢిల్లీలో కేంద్ర మంత్రులకు డిలిమిటేషన్ వినతి పత్రం

## బీసీ సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ


- పాల్గొన్న బీసీవై పార్టీ పీఏసీ మెంబర్ బొడ్డు వెంకన్న యాదవ్, వివిధ సంఘాల నాయకులు



**తొలి అక్షరం/మిర్యాలగూడ, ఫిబ్రవరి18:** తెలుగు రాష్ట్రాల్లోని బీసీల ఐక్యత, ఆత్మగౌరవం, అధికారమే ధ్యేయంగా భారత చైతన్య యువజన పార్టీ (బీసీవైపీ) అధినేత శ్రీ రామచంద్ర యాదవ్ గారి ఆధ్వర్యంలో ఈ నెల 22న అమరావతిలోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న పూలే, అంబేద్కర్-మండల్, కర్పూరీ ప్రాంగణంలో బీసీ సింహ గర్జన నిర్వహించనున్నట్లు పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు బొడ్డు వెంకన్న యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా స్థానిక జ్యోతిరావు పూలే భవన్ లో ఈ సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్ళు అయిన బీసీలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని తెలిపారు. బీసీలు సామాజిక వివక్షకు గురికావడమే కాకుండా, వారిపై దాడులు కూడా జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో బీసీలకు రక్షణ చట్టం తేవాలన్నారు. బీసీ కులాల కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని, వారి అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు. బీసీలకు విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో మరియు చట్టసభల్లో 44శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. రాజధాని ప్రాంతంలో బీసీ కులాలకు వెయ్యి ఎకరాలు కేటాయించాలని తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. బీసీ సింహ గర్జనకు ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మురళి,సామాజికవేత్త డాక్టర్ రాజు, రాపోలు సత్యనారాయణ, కొండా రాంబాబు, సురేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు బోయపల్లి రవీంద్ర గౌడ్, అనిల్ కుమార్ గౌడ్, దాసరాజు జయరాజ్ ముదిరాజ్, విద్యార్థి నాయకులు వేణుమాధవ్, నవీన్ పాల్గొన్నారు.

## మొదలైన పదవ తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన

- పెద్ద కొర్పోల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కర్ర వెంకటేశ్వర్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పెద్ద కొర్పుల్ లో మార్చిలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పాఠశాల స్థాయిలో కేటాయించిన ఇంటర్నల్ మార్కుల పరిశీలన కార్యక్రమం మొదలైంది. ఒక్కో సబ్జెక్టులో 20 మార్కులకుగాను విద్యార్థులు పొందిన మార్కులను పరిశీలించేందుకు విషయ నిపుణుల బృందం ఉన్నత పాఠశాలలను బుధవారం సందర్శించింది. పెద్ద కొర్పోల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కర్ర వెంకటేశ్వర్ రెడ్డి, విషయ నిపుణులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, కె .శ్రీధర్ తో కూడిన బృందం మండలంలోని రెడ్లవాడ జెడ్పి ఉన్నత పాఠశాల, రెడ్లవాడ ఆర్డిఎఫ్ పాఠశాలల్లో ఇంటర్నల్ లాల్ మార్కులను పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్లవాడ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి సురేష్ , ఆర్ డి ఎఫ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చేరాలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని భారీ శోభా యాత్ర

- ముఖ్య అతిథిగా గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 19న కాజీపేట,హనుమకొండ,వరంగల్ నగరాల్లో జయంతి ర్యాలీని,బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు హిందూ వాహిని వరంగల్ సంయోజక్ ఎర్రగొల్ల చత్రపతి శివాజీ తెలిపారు.హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చత్రపతి శివాజీ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా హిందూ వాహిని ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు చేస్తున్నాం అన్నారు. గత 8 సంవత్సరాలుగా హిందూ వాహిని ఆధ్వర్యంలో శోభా యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.శివాజీ జయంతి శోభాయాత్ర, సాయంత్రం నాలుగు గంటలకు కాజీపేట పట్టణంలో ప్రారంభమై హనుమకొండ వరంగల్ నగరాలలో కొనసాగుతుందన్నారు. ఈ శోభాయాత్రలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్,కాజీపేట, హనుమకొండ పట్టణాల్లో ని హిందూ యువకిశోరాలు వేలాదిగా తరలివచ్చి శోభాయాత్రను, బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సంపర్క ప్రముఖ సూర్య ప్రకాష్ రెడ్డి, రామ్ శర్మ, ప్రవీణ్ దాదా, సాగర్,అఖిల్ యాదవ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి

- పిఎసిఎస్ కేంద్రం ద్వారా రైతులకు పారదర్శకంగా పంపిణీ చేయాలి
- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి
- సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 18:** రామన్నపేట మండలంలో రైతులకు సరిపడు యూరియా అందుబాటులో ఉంచి,ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా పారదర్శకంగా అందించాలని, రైతులను అయోమయానికి గురించేసే యాపును ఎత్తివేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ కు మరియు మండల వ్యవసాయ అధికారులకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం యూరియా విక్రయాన్ని యాప్ లో పెట్టడంతో డీలర్లకు దగ్గరికి వారికే విక్రయిస్తుండడంతో సాధారణ చిన్న, సన్నకారు రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. మండలంలో సుమారుగా 15 వేల యూరియా బస్తాలు అవసరం పడతాయని కలుపు తీసే వ్యవధి కూడా అయిపోతుందని ఇంకా పది రోజులు దాటితే యూరియాతో కూడా అవసరం ఉన్నదని అన్నారు. వెంటనే అధికారులు చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని సింగల్ విండోలో రైతులకు యూరియా అందుబాటులో ఉంచి పారదర్శకంగా పంపిణీ చేయాలని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి,మండల వ్యవసాయ అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నాగేష్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు,భావండ్లపల్లి బాలరాజు శానకొండ రామచంద్రం, పల్లె సత్యం, వేముల మల్లేశం,కన్నెబోయిన రాజా లింగం,తాటిపాముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొనుగోళ్ళలో రైతుల మీద అదనపు బాదుడు...



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 18:** యూరియా అమ్మకాలలో ప్రతీ బస్తా అమ్మకంపై గరిష్ట అమ్మకం ధర ఇంత అని ప్రభుత్వం నిర్ణయించాక అందరూ అదే ధరకు అమ్మాలి. కానీ యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని ఎరువుల డీలర్లు మాత్రం యూరియా విక్రయాల సమయంలో యూరియా ఒక్కో బస్తా పై 30 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. అదేమిటని ప్రశ్నిస్తే సరకు రవాణా చార్జీలు, హమాలీ చార్జీలు అంటూ కారణాలు చూపుతూ రైతుల నుంచి అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం యూరియాకు ఎంఆర్పీ నిర్ణయించినప్పటికీ, కొందరు డీలర్లు ఒక్కో బస్తాపై అదనంగా డబ్బులు అడుగుతూ, రైతులు ఆ అదనపు చార్జీలు చెల్లించకుండా యూరియా ఇవ్వమని నిరాకరిస్తున్నారు. ఇదివరకు ఎంతకు అమ్మినా పట్టించుకునే వారు లేక నడిచిందని, ఇప్పుడు ఆన్-లైన్ లో అమ్మకం వ్యవస్థ అయ్యాక కూడా ఈ అదనపు వసూళ్ళు ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న పేద రైతులు, సాగు సీజన్‌లో మరింత భారాన్ని మోసే పరిస్థితికి నెట్టబడుతున్నారు. ఇది రైతులను మోసం చేయడమే కాకుండా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించడం మరియు కృత్రిమ కొరతను సృష్టించడం కూడా అవుతుంది. కావున వ్యవసాయ శాఖ అధికారులు మరియు జిల్లా యంత్రాంగం వెంటనే తనిఖీలు నిర్వహించి, ఇటువంటి డీలర్లపై కఠిన చర్యలు తీసుకుని, యూరియాను ఎలాంటి అక్రమ అదనపు వసూళ్లు లేకుండా కేవలం ఎంఆర్పీ ధరకే విక్రయించేలా చర్యలు తీసుకోవాలని మండలంలోని గ్రామాల రైతులు కోరుతున్నారు.

## ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి: ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 18:**కాంగ్రెస్ ప్రభుత్వము ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను మేనిఫెస్టోలో పెట్టి ఇప్పటివరకు ఉద్యమకారుల హామీలను నెరవేర్చక పోవడాన్ని హాస్యాస్పదంగా ఉందని ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలాన్ని దాటవేస్తూ రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక కమిటీని వేయకపోవడం కనీసం ఉద్యమకారులను గుర్తించకపోవడం వలన రాష్ట్రంలోని ఉద్యమకారులంతా అయోమయంలో పడి ఆగ్రహావేశాలకు గురవుతున్నారని మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టక తప్పదని ఈ ప్రభుత్వం ఉద్యమకారుల అగ్రహావేశాలకు గురికాక తప్పదని హామీలు ఇచ్చినప్పటినుండి ఇప్పటివరకు తొలి దశ మలిదశ ఉద్యమకారులు ఎంతోమంది మరణించారని ఇకనైనా ఈ ప్రభుత్వం స్పందించి ఉద్యమకారుల కోరికను నెరవేర్చాలని లేనియెడల ఉద్యమకారులు తమ కార్యాచరణను రూపొందిస్తారని జోగు అంజన్న ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు

# కార్యకర్తలకు అండగా ఉంటా: దైద రవీందర్





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 18:** రామన్నపేట మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దొడ్డి మారయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులర్పించి దహన సంస్కారాలకు ఐదువేల రూపాయలు (5000/బి) ఆర్థిక సాయం అందజేసినదైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిసర జానారెడ్డి తుర్కపల్లి సర్పంచ్ పిచ్చిరెడ్డి ఉప సర్పంచ్ మల్లయ్య జే వెంకన్న ప్రశాంత్ జానయ్య సూరయ్య యాదగిరి శంకర్ వెంకట చారి సాలయ్య నర్సింహా కృష్ణయ్య కుమార్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 18:** రామన్నపేట మండల కేంద్రంలోని సంజీవయ్య నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్గా సల్ల జానీ ,తహసిల్దారుగా సల్ల సుశాంత్, మండలాభివృద్ధి అధికారిణిగా గోర్ల హారిక ప్రధానోపాధ్యాయురాలిగా నకిరేకంటి లిఖిత వివిధ హోదాలలో విద్యార్థులు చక్కటి ప్రదర్శన చేస్తూ అలరించారు .ఈ కార్యక్రమానికి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత హాజరయ్యారు. ఈ కార్యక్రమము లో పాల్గొన్న విద్యార్థినీ ..విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐటిపాముల జలజాక్షి అభినందించారు. అదేవిధంగా పాఠశాల అధ్యాపక బృందం నాగయ్య, పుష్పావతి, అబ్దుల్ రహీం,వసంతా దేవి, కుమారస్వామి, సునీత పాల్గొన్నారు.

# వలిగొండలోని షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

● పేదలకు అండగా ఉండే మంచి కార్యక్రమం అని ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు





**తొలి అక్షరం :వలిగొండ, ఫిబ్రవరి, 18:** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం భాగంగా, కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉండే పార్టీ అని, ఈ కళ్యాణ లక్ష్మితో, ఆర్థిక సాయం అందజేత, పేదలకు కొండంత అండ అని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కీష్టయ్య, మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, మాజీ జెడ్పీటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, లబ్ధిదారులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అఖిల భారత విద్యార్థి సమాఖ్య హన్మకొండ జిల్లా 2వ మహాసభలు విజయవంతం

● ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు






**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) హన్మకొండ జిల్లా 2వ మహాసభలు మంగళవారం కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు హాజరై సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి ప్రణీత్ గౌడ్ అధ్యక్షత వహించారు.మహాసభ ప్రారంభానికి ముందు జిల్లా అధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షులు కామ్రేడ్తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే దిశగా కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ప్రతి ఏటా విద్యా రంగానికి కేటాయించే నిధుల్లో కోతలు విధిస్తూ ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తున్నదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను ప్రవేశపెట్టి, ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతులు ఇవ్వడం ద్వారా పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందని ద్రాక్షగా మారుస్తున్నారని అన్నారు.అలాగే విద్యా రంగంలో మతపరమైన భావజాలాన్ని చొప్పించి విద్యను కాషాయీకరణ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని,ఇది రాజ్యాంగ విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తూ ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.విద్యా వ్యతిరేక విధానాలు,విద్య ప్రైవేటీకరణ,విద్య కాషాయీకరణ మరియు నూతన జాతీయ విద్యా విధానం (చీజూా) అమలును ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఈ మహాసభ స్పష్టం చేసింది. విద్య అందరికీ హక్కు అనే రాజ్యాంగబద్ధ సూత్రాన్ని కాపాడేందుకు విద్యార్థులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.సందర్భంగా మరో అతిథి ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు కర్రె బిక్షపతి మాట్లాడుతూ, దేశంలో శాస్త్రీయ విద్యా విధానాన్ని బలపరచడం అత్యవసరమని పేర్కొన్నారు. సమ సమాజ స్థాపనకు విద్యే ప్రధాన ఆధారం అని ఆయన అన్నారు. విద్య వాణిజ్య వస్తువుగా కాకుండా సామాజిక బాధ్యతగా ప్రభుత్వాలు భావించాలని సూచించారు.ఈ మహాసభలో జిల్లావ్యాప్తంగా విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యా రంగ పరిరక్షణ కోసం భవిష్యత్ కార్యాచరణపై చర్చించి పలు తీర్మానాలు ఆమోదించబడ్డాయి.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్,వేర్పుల చరణ్,జక్కుల భాను ప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జ జ్యోతి,కసరబోయిన రవితేజ,జిల్లా సమితి సభ్యులు సిపతి వినయ్,కే. చరణ్ వివిధ మండలాల నుండి 150 మంది విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆచరణ సాధ్యం కానీ హామీలతో సంక్షోభంలో ప్రజాసంక్షేమం

● ప్రముఖ రాజకీయ,ఆర్థిక విశ్లేషకులు,వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్ ● కాకతీయ యూనివర్సిటీలో ముగిసిన జాతీయ సెమినార్




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** దేశంలో, రాష్ట్రంలో రాజకీయ పక్షాలు అధికార కాంక్షతో, ప్రభుత్వాలు అధికారాన్ని స్థిరంగా మార్చుకునే ఉద్దేశంతో ఆచరణ సాధ్యం కానీ హామీలు,పథకాలు ప్రవేశపెడుతూ సంక్షేమంలో ప్రజల అభివృద్ధి నమూనాను పూర్తిగా విస్మరిస్తున్నాయని ప్రముఖ రాజకీయ,ఆర్థిక విశ్లేషకులు,వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్ అన్నారు.కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "పాప్ లిస్ట్ పాలసీస్ ఇన్ పోస్ట్- లిబరలైజేషన్ ఇండియా"అనే అంశంపై జాతీయ సెమినార్ రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య అధ్యక్షతన కొనసాగింది.ఈ సెమినార్ లో వివిధ యూనివర్సిటీల నుండి హాజరైన 120 మంది ప్రతినిధులు వారి వారి పరిశోధన పత్రాలను సమర్పించగా, జర్నల్స్ తో కూడిన బుక్స్ ఆవిష్కరించారు.అనంతరం రెండవ రోజు కొనసాగిన ఈ జాతీయ సెమినార్ కు ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, గౌరవ అతిథిగా కె.యు. యు.జీ.సి. కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం.మల్లికార్జున్ రెడ్డి,అతిథిగా యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.మనోహర్,రాజనీతి శాస్త్ర విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య లు ప్రసంగించారు.పొలిటికల్ సైన్స్ విభాగం ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎన్. సుకుమార్ హాజరై జాతీయ సెమినార్ ముగింపు ఉపన్యాసాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రముఖ రాజకీయ ఆర్థిక విశ్లేషకులు ఎన్.వేణుగోపాల్ మాట్లాడుతూ దేశంలో సంక్షేమ పథకాలు ప్రజల సామాజిక,ఆర్థిక,సంస్కృతిక,న్యాయ అవసరాలు తీర్చి,ఆత్మగౌరవంతో జీవించేందుకు తోడ్పడాలని కాంక్షించారు.సంక్షేమ పథకాలు ప్రజల హక్కుగా రూపొందించబడాలన్నారు. పాలకులు సంక్షేమ పథకాల పట్ల అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగా,ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలాగా మాట్లాడుతూ ద్వంద వైఖరిలు ప్రదర్శిస్తూ ప్రజల్లో చులకన అవుతున్నారని తెలిపారు.సామాజిక,సాంస్కృతికంగా వెనుకబడిన వర్గాలకు,ఇంతవరకు సంక్షేమ పథకాలు దక్కని వారికి,సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించాలన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి కొంత ఉపశమనం మాత్రమేనని ఆయన అన్నారు. పాలకులు ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని వదిలేసి,ప్రైవేట్,కార్పొరేట్ పెట్టుబడిదారులతో చేతులు కలిపి దేశ ఆర్థిక వ్యవస్థను కొల్లగొడుతున్నారని తెలిపారు. దేశంలోని పేదలకు నాణ్యమైన ఉచిత విద్య,వైద్యం,తిండి,ఇల్లు తదితర మౌలిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్ రూపొందించబడాలని, కానీ మోడీ ప్రభుత్వం మార్కెట్ ఓరియంటెడ్ బడ్జెట్ ప్రవేశపెట్టడం ప్రజల సంక్షేమం దేశ అభివృద్ధి ప్రమాదంలో పడే పరిస్థితులు ఉత్పన్నమౌతున్నాయని అన్నారు.ఢిల్లీ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎన్. సుకుమార్ ముగింపు ఉపన్యాసం ఇస్తూ దేశంలో బడా పెట్టుబడిదారీ కార్పొరేట్ వర్గాల బ్యాంకు ఇతరత్రా రుణాలను మాఫీ చేసిన ప్రభుత్వాలు పేదలకు సంక్షేమ పథకాలు ఎత్తివేసే సంస్కరణలు చట్టసవలల్లో చేపట్టడం సమంజసం కాదని తెలిపారు. ప్రజలను మార్కెటీకరణ సుడిగుండంలోకి నెట్టి, పెట్టుబడిదారుల వ్యాపార లాభాలే ధ్యేయంగా దేశంలో సంస్కరణలు తీసుకురావడం చాలా దుర్మార్గమని ఆక్షేపించారు.ఈ జాతీయ సెమినార్ లో కేరళ,ఢిల్లీ,ఒరిస్సా,ఆంధ్ర ప్రదేశ్ వివిధ రాష్ట్రాల నుండి ప్రొఫెసర్ల తో పాటు కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి. వీరన్న,డాక్టర్ హరిప్రసాద్,రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ వి. సత్యనారాయణ,డాక్టర్ పి. నాగరాజు,డాక్టర్ తిరుపతి,డాక్టర్ సంజీవ,డాక్టర్ భాగ్యమ్మ,పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లన్న(చిన్న శ్రీశైలం) బ్రహ్మోత్సవాలు








**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 18:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నిధానపల్లి గ్రామంలోని మల్లన్నగుట్టపై స్వయంభూగా వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తి ఉత్సాహాల నడుమ ఘనంగా కొనసాగుతున్నాయి. చిన్న శ్రీశైలంగా పేరుగాంచిన ఈ క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది.బ్రహ్మోత్సవాల్లో భాగంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారి పాదార్చనాభిషేకం, కళ్యాణం (తలంబ్రాలు) వైభవంగా నిర్వహించారు. వేదఘోషాలు, మంగళవాయిద్యాల మధ్య జరిగిన ఈ దివ్య కల్యాణం ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక కాంతులతో నింపింది.**అగ్నిగుండాలు ప్రధాన ఆకర్షణ** బ్రహ్మోత్సవాల హైలెట్గా నిలిచింది అగ్నిగుండాల కార్యక్రమం. తెల్లవారుజామున నిర్వహించిన ఈ ఆచారంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. అగ్నిగుండాలను గెలుచుకుంటూ భక్తులు చూపిన ఆత్మస్థైర్యం, విశ్వాసం అక్కడి వాతావరణాన్ని ఉత్కంఠభరితంగా మార్చింది. 'హర హర మహాదేవ' నినాదాలతో మల్లన్నగుట్ట మారుమోగింది.కొండపై ఉన్న పవిత్ర కోనేటి స్నానానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఈ కోనేటిలో స్నానం చేస్తే రోగాలు నివారించి శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. కొండల గుహల్లో మునుల తపస్సు జరిగిన ప్రదేశాలున్నాయని స్థానికులు చెబుతున్నారు. "స్వర్ణసింహబ్రహ్మకంకణ పురస్కృతులు", "శతాధిక ప్రతిష్టాచార్య" సిద్ధాంత కళాప్రపూర్ణ బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రబద్ధంగా నిర్వహించారు. అనంతరం త్రిశూలస్నానం, గెలుపు ఉత్సవం, ఉత్సవ సమాప్తి కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపులో గ్రామ పెద్దలు, దాతలను సన్మానించనున్నారు.

# ప్రజా ఉద్యమాల ద్వారానే ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలి....

అమరజీవి వేదగిరి శ్రీనివాసరావు 6వ వర్ధంతి సందర్భంగా భూక్యా వీరభద్రం పిలుపు




**తొలి అక్షరం/ఖమ్మం ఫిబ్రవరి 18:** సీపీఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు, వైరా మాజీ ఎంపీపీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయిన అమరజీవి వేదగిరి శ్రీనివాసరావు 6వ వర్ధంతి సందర్భంగా వైరా సీపీఎం డివిజన్ కార్యాలయంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ అధ్యక్షతన ఆరో వర్ధంతి సభ జరిగింది. ఈ సభలో సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, కామ్రేడ్ వేదగిరి శ్రీనివాసరావు జీవితాంతం కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం నిబద్ధతతో పోరాడిన ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడని కొనియాడారు. ప్రజా ప్రతినిధిగా ఎంపీపీ తన హయాంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడినారు, ఆయన ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు,వైరా పట్టణ నాయకులు కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, షేక్ నాగుల పాషా, మల్లెంపాటి ప్రసాద్ రావు, యానమద్ది రామకృష్ణ, మాడపాటి మల్లికార్జునరావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# కంటికి రెప్పలా కాపాడుకుంటా...
# తొర్రూర్ ప్రజల విజయమిది








### అంబరాన్నంటిన కాంగ్రెస్ సంబురాలు
### భారీ విజయోత్సవ ర్యాలీలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఫిబ్రవరి 18:** తొర్రూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసిన శుభసందర్భంగా తొర్రూర్ పట్టణంలో బుధవారం నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ అద్భుత ప్రజా స్పందనతో అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ప్రజల విజయమే మా విజయం: ఈ అఖండ విజయం తొర్రూరు ప్రజల నమ్మకానికి నిదర్శనమని, ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు. మౌలిక వసతులకు పెద్దపీట: పట్టణంలో మౌలిక వసతుల కల్పనే మా మొదటి ప్రాధాన్యత అని, తొర్రూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని ఆమె స్పష్టం చేశారు. నియోజకవర్గమే మాకుటుంబం: పాలకుర్తి నియోజకవర్గ ప్రజల సంక్షేమమే మా ధ్యేయమని, ఈ నియోజకవర్గం తమ కుటుంబం లాంటిదని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి భావోద్వేగంగా పేర్కొన్నారు. మార్మోగిన తొర్రూరు వీధులు కాంగ్రెస్ శ్రేణుల నినాదాలు, టపాసుల మోతతో తొర్రూరు పట్టణం సందడిగా మారింది. భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలతో ర్యాలీ విజయవంతమైంది. అనంతరం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ ఛైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, వైస్ ఛైర్మన్ సోమ రజినీ రాజశేఖర్ వీరిని పాలకుర్తి ఎమ్మెల్యే మరియు ఇతర నాయకులు ఘనంగా అభినందించారు

## 18వ వార్డు కౌన్సిలర్‌ను కలిసి సన్మానించిన బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్




**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 18:** షాద్ నగర్ మున్సిపాలిటీ 18వ వార్డు నూతనంగా ఎన్నుకోబడిన కౌన్సిలర్ శ్రీమతి జమాల్పూర్ చందూలాల్ సంతోషి బాయి గారిని బీసీ జనసేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ ఈరోజు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పూలమాలలతో, శాలువాతో సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ 18వ వార్డు ప్రజలు మీపై ఉంచిన విశ్వాసం ఎంతో గొప్పదని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. వార్డు అభివృద్ధి, పారదర్శక పాలన, బీసీ వర్గాల సంక్షేమం కోసం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. జమాల్పూర్ చందూలాల్ సంతోషి బాయి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన 18వ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఇంటి సమస్య తన సమస్యగా భావించి పని చేస్తానని, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. అందరి సహకారంతో వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

## చేగూర్‌లో మహాశివరాత్రి జాతర: పౌరాణిక నాటకాలతో భక్తి

- సౌరభంవెంకమ్మగూడ వైభవం: 1,000 మంది ఆకట్టుకున్న భ్రమరాంబ మల్లేశ్వర ఉత్సవ నాటకాలు



**తొలి అక్షరం/షాద్ నగర్ ఫిబ్రవరి 18:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 17 వ తేదినా మంగళవారం రాత్రి, చేగూర్ వెంకమ్మ గూడ గ్రామంలో శ్రీ కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ, షాద్‌నగర్ వారి ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి6 కళ్యాణ మహోత్సవ జాతర సందర్భంగా భక్తిరసభరితమైన పౌరాణిక పద్య పంచమాంకములు రాత్రి అంతా తెల్లవారుజామువరకు ఘనంగా నిర్వహించబడినవి. గ్రామ ప్రజలతో పాటు సమీప గ్రామాలు, పట్టణాల నుండి పెద్ద ఎత్తున బంధుమిత్రులు, కళాభిమానులు, కళాకారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సుమారు 1,000 మందికి పైగా ప్రేక్షకులు హాజరై నాటక ప్రదర్శనలను ఆస్వాదించి, కళాకారులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. నాటక ప్రదర్శన చేసిన వారి పేర్లు శ్రీ కృష్ణుడు శ్రీ పురుషోత్తమ చారిఅర్జునుడు శ్రీ శివప్రసాద్, శ్రీ పరిపూర్ణ చారిదుర్యోధనుడు శ్రీ విఠల చారినారద మహర్షి శ్రీ ఆంజనేయులు యాదవ్‌రావణా సురుడు శ్రీ సదుల ఆంజనేయులుపరమ శివుడు శ్రీ సంపత్ కుమార్ చారిశ్రీ రాముడు శ్రీ వీరాచా రి ఆంజనేయుడు శ్రీ వడ్ల రమేశ్ విశ్వకర్మభస్మాసురుడు శ్రీ రమేశ్ విశ్వకర్మ అదేవిధంగా సాంకేతిక వర్గం సంగీతం శ్రీ కృష్ణమూర్తి ఆచారి (కర్నూలు)తబలా శ్రీ వీరబ్రహ్మం (హైదరాబాద్)మేకప్ శ్రీ బాల బ్రహ్మాచారి (నంద్యాల)వ్యాఖ్యాత శ్రీ చంద్రమౌళిఅలాగే కళాజ్యోతి సభ్యులు ప్రశాంత్ చారి, రవీందర్, నర్సింలు, నరసింహ చారి తెరవెనుక సేవలందించి నాటకం విజయవంతం కావడానికి విశేషంగా సహకరించారు. ఈ మహోత్సవం గ్రామ ప్రజల్లో భక్తి భావాన్ని, కళా ప్రేరణను మరింత బలపరిచింది.

## పోరాడి సాధించుకున్న తెలంగాణలో పాలమూరు జిల్లాకు అడగడుగునా అన్యాయమే..

- సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్..
- లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తేనే వలసలు ఆగుతాయి




**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి 18:** ముఖ్యంగా సాగు త్రాగునీటి విషయంలో పాలమూరు జిల్లాకు అడుగడుగునా న్యాయమే జరుగుతుందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలోని పెన్షనర్ భవన్ లో ఏర్పాటు చేసిన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం ఎందుకు చేపట్టడం లేదు అని సదస్సులో ఆయన ప్రసంగించారు పాలమూరు జిల్లా మీది నుండి కృష్ణానది ప్రవహిస్తున్న జిల్లాకు సాగునీరు త్రాగునీరు మాత్రం అందడం లేదనీ రాజకీయ నాయకులు ప్రతి ఎన్నికలలో కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్రం ఏర్పడ్డాక పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తామని చెప్పిన వాళ్లే కానీ ఇప్పటివరకు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్లు నిర్మాణం చేపట్టలేదనీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించాలని ఇప్పటివరకు ఎన్నో సార్లు పాలమూరు ఆధ్యయన వేదిక ఎన్నోసార్లు రకరకాల నిరసన కార్యక్రమాలు పాదయాత్రలు మంత్రులకు డిప్యూటీ సీఎంకు సైతం మెమోరండాలు అందజేయడం జరిగిందనీ అయినా ఆ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం లేదనిగత ప్రభుత్వ హయాంలో కూడా డిజైన్లు మార్చారే తప్ప లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టలేదనీ ఆ తర్వాత అధికారంలోకి వస్తె లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని చెప్పిన కాంగ్రెస్ నేతలు కూడా ఇప్పటివరకు పనులు చేపట్టడం లేదనీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పై ప్రజలు గట్టిగా పోరాడితే తప్ప నీళ్ళ కరువు ఏర్పడే పరిస్థితి ఉందనీ ఇప్పటికే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నుండి కాలువల ద్వారా నల్గొండకు నీళ్లు తరలించే ప్రయత్నం జరుగుతుందని దీనిపై ప్రజలు చైతన్యవంతంగా పోరాడాలని పిలుపునిచ్చారు లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మిస్తే తప్ప వలసలు ఆగవని అన్నారు

ఈ కార్యక్రమంలో ఆర్థిక శాస్త్రవేత్త డి.నరసింహారెడ్డి పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహకార దర్శి తిరుమలయ్య రవీంద్రనాథ్ అర్జునప్ప, టీజీ. శ్రీనివాస్ మందారం నరసింహులు పాల్గొన్నారు.


## వివో ఏ సమస్యను పరిష్కరించాలని డిఆర్డిఏ పిడికి వినతి పత్రం అందచేత ..!



**తొలి అక్షరం/చిట్యాల ఫిబ్రవరి 19:** చిట్యాలమండల కేంద్రంలోని గాంధీ వివోఏ సమస్యను పరిష్కరించాలని గౌరవ వేతనం రాకుండా ఇబ్బంది పెడుతున్న సీసీపై వెంటనే చర్యలు తీసుకొని వేతనం ఇప్పించాలని ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి ఎస్సీ ఎస్టీ కమిటీ మెంబర్ అంబాల చంద్రమౌళి మాదిగ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో డిఆర్డిఏ పీడి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రానికి చెందిన వీవోఏ కి ఐదు నెలలుగా గౌరవవేతనం రాక నానా ఇబ్బందులు పడుతున్నదని తక్షణమే గౌరవ వేతనం ఇప్పించాలని ఇబ్బంది పెడుతున్న సీసీపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి. మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు చిట్యాల మధుకర్ ఓబి అధ్యక్షురాలు. పోచారపు లక్ష్మి వివో ఏ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జీవిత చరిత్ర పాఠ్యాంశంగా చేర్చాలి

- రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్



**తొలి అక్షరం/ఖమ్మం ఫిబ్రవరి 18 :** లంబాడీలా ఆరాధ్యుడు, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందజేసేందుకు గాను ఒక పాఠ్యాంశంగా చేర్చాలని రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్ అన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో బుధవారం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోత్ బద్రు నాయక్ అధ్యక్షతన సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు, అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చంద్రకుమార్ మాట్లాడుతూ.. లంబాడీల ఐక్యతకు వారి సంస్కృతి, సాంప్రదాయ రక్షణకు సేవాలాల్ జీవితాంతం పాటుపడ్డారని కొనియాడారు. బంజారాస్ పేరుతో దేశంలో దేశ దిమ్మరులుగా వలసలు పోతూ, జీవించే లంబాడీలకు ఒక దిశా నిర్దేశాన్ని కల్పించిన మహనీయుడు, సామాజిక విప్లవకారుడు సేవాలాల్ అని పేర్కొన్నారు. తండాలలో నేడు స్థిర నివాసం ఏర్పరచూ జీవిస్తున్న లంబాడీలు ప్రస్తుతం సామాజికంగా, రాజకీయంగా ఎదుగుతున్నారంటే సేవాలాల్, లంబాడి జాతికి చేసిన సేవలే కారణమన్నారు. లంబాడీల అభివృద్ధికి అభ్యున్నతికి ఆయన అనేక నైతిక అంశాలలో చూపిన మార్గం సదా అనుసర అనుసరణీయమన్నారు. అటువంటి మహనీయుడి జయంతి వర్ధంతు ల కార్యక్రమాలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిం చాలని సూచించారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు భద్రు నాయక్ తమ సంఘం లంబాడీల హక్కుల సాధనతో పాటు వారి సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ, సంత్ సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నాం అంటూ సేవాలాల్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలనీ డిమాండ్ చేశారు.

# టాప్ 10లోకి దూసుకొచ్చిన ఇషాన్ కిషన్




## ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ విడుదల

టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ ఇషాన్ కిషన్ టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్ 10లోకి దూసుకొచ్చాడు. టీ20 వరల్డ్‌కప్‌లో సంచలన ప్రదర్శనతో అదరగొడుతున్న ఇషాన్, తాజాగా ఐసీసీ విడుదల చేసిన ర్యాకింగ్స్‌లో ఏకంగా 17 స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. దీంతో ప్రస్తుతం 732 రేటింగ్స్‌తో ఇషాన్ ఎనిమిదో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక అభిషేక్ శర్మ తన అగ్రస్థానాన్ని పదిలంగా ఉంచుకున్నాడు. ఇక యువ ఆటగాడు తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపర్చుకొని నాలుగో ప్లేస్‌కు ఎగబాకాడు. టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లేస్‌లో ఎలాంటి మార్పు లేదు. అతడు 747 రేటింగ్స్‌తో ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. దీంతో టీ20 ర్యాకింగ్స్‌లో టాప్ 10లో నలుగురు భారత బ్యాటర్లు ఉన్నారు. మరోవైపు ఇటీవల ఆస్ట్రేలియాపై సెంచరీ బాదిన శ్రీలంక స్టార్ బ్యాటర్ పాథుమ్ నిస్సంక మూడు స్థానాలు ఎగబాకి మూడో ర్యాంక్‌కు చేరుకున్నాడు. మరోవైపు భారత యువ సెన్సేషన్ అభిషేక్ శర్మ తన నంబర్ 1 స్థానాన్ని పదిలం చేసుకున్నారు. గత కొన్ని ఇన్నింగ్స్‌ల్లో ఆశించిన స్థాయిలో రాణించకపోయినా.. తన వద్ద ఉన్న 891 రేటింగ్ పాయింట్లతో ప్రపంచ అత్యుత్తమ టీ20 బ్యాటర్‌గా అభిషేక్ శర్మ కొనసాగుతున్నాడు. ఇక టీ20 స్పెషలిస్ట్, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన నిలకడైన ప్రదర్శనతో 6వ స్థానంలో స్థిరంగా ఉండగా.. యువ ఆటగాడు తిలక్ వర్మ ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుని 4వ ర్యాంకుకు చేరుకున్నాడు. టాప్-10లో నలుగురు భారత బ్యాటర్లు ఉండటం టీమిండియా బ్యాటింగ్ బలానికి నిదర్శనం. తాజా ర్యాంకింగ్స్‌లో ఇతర దేశాల ఆటగాళ్లలో కూడా భారీ మార్పులు కనిపించాయి. ఇంగ్లండ్‌కు చెందిన ఫిల్ సాల్ట్ రెండో స్థానంలో కొనసాగుతుండగా.. టీ20 ప్రపంచకప్‌లో సెంచరీతో అదరగొట్టిన శ్రీలంక బ్యాటర్ పాతుమ్ నిస్సంకా మూడు స్థానాలు మెరుగుపరుచుకుని మూడో ర్యాంకును కైవసం చేసుకున్నాడు. పాకిస్థాన్ ఆటగాడు సాహిబ్‌జాదా ఫర్హాన్ 5వ స్థానంలో, ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ 7వ స్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ ట్రావిస్ హెడ్ మాత్రం 10వ స్థానానికి పడిపోయాడు. ఈ ర్యాంకింగ్స్ విశ్లేషిస్తే.. భారత క్రికెట్‌లో యువ ఆటగాళ్ల హవా స్పష్టంగా కనిపిస్తోంది. సీనియర్ల గైర్హాజరీలో కూడా అభిషేక్, తిలక్, ఇషాన్ వంటి యువకులు ప్రపంచ స్థాయి ర్యాంకుల్లో అగ్రస్థానంలో ఉండటం గమనార్హం. ముఖ్యంగా ఇషాన్ కిషన్ కనబరుస్తున్న దూకుడు రాబోయే మ్యాచ్‌ల్లో ఆయనను మరిన్ని మెరుగైన స్థానాలకు తీసుకెళ్లే అవకాశం ఉంది. ప్రపంచకప్ కీలక దశకు చేరుకుంటున్న తరుణంలో భారత బ్యాటర్లు ఇలాంటి ఫామ్‌లో ఉండటం జట్టుకు పెద్ద సానుకూలాంశం. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్-10 బ్యాటర్లు 1. అభిషేక్ శర్మ2. ఫిల్ సాల్ట్3. పాతుమ్ నిస్సంకా4. తిలక్ వర్మ5. సాహిబ్జాదా ఫర్హాన్6. సూర్యకుమార్ యాదవ్7.జోస్ బట్లర్8.ఇషాన్ కిషన్9. టిమ్ సీఫర్ట్ 10. ట్రావిస్ హెడ్




# అభిషేక్ వైపే మొగ్గు చూపుతున్న కోచ్..

టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా విజయవంతంగా సూపర్ 8 రౌండ్‌లోకి అడుగుపెట్టింది. జట్టు మొత్తం ఫుల్ జోష్‌లో ఉన్నప్పటికీ, ఓపెనర్ అభిషేక్ శర్మ ఫామ్ మాత్రం ఇప్పుడు అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. వరుసగా డకౌట్ అవుతూ నిరాశపరుస్తున్న ఈ యువ ఆటగాడి భవిష్యత్తు సూపర్ 8లో ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే టీమ్ మేనేజ్మెంట్ మాత్రం అతనికి పూర్తి మద్దతుగా నిలుస్తుండటం విశేషం.అభిషేక్ శర్మ గణాంకాలు చూస్తుంటే పరిస్థితి కాస్త సీరియస్‌గానే కనిపిస్తోంది. గత ఆరు ఇన్నింగ్స్‌ల్లో అతను ఏకంగా నాలుగు సార్లు సున్నా (డకౌట్) పరుగులకే వెనుదిరిగాడు. ఇందులో రెండు సార్లు ఈ వరల్డ్ కప్ టోర్నీలోనే జరగడం గమనార్హం. మధ్యలో కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌కు కూడా అతను దూరమయ్యాడు. మొదటి బంతి నుంచే భారీ సిక్సర్లు, ఫోర్లు బాదడం అభిషేక్ శైలి. ఈ దూకుడు వల్లే అతను టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్‌కు చేరుకున్నాడు. కానీ అదే దూకుడు ఇప్పుడు అతనికి శాపంగా మారి వికెట్లు పారేసుకునేలా చేస్తోంది. ఈ వరుస వైఫల్యాలపై టీమిండియా బ్యాటింగ్ కోచ్ సిదాన్షు కోటక్ స్పందించారు. టీ20 లాంటి వేగవంతమైన ఫార్మాట్‌లో బ్యాటర్లు తక్కువ పరుగులకే అవుట్ అవ్వడం చాలా సాధారణ విషయమని ఆయన అన్నారు. దీని గురించి అతిగా విశ్లేషించి బుర్ర పాడు చేసుకోవాల్సిన అవసరం లేదని, అలా చేస్తే ప్రత్యర్థి కంటే మనమే ఎక్కువ అయోమయానికి గురవుతామని అభిప్రాయపడ్డారు. అభిషేక్ శర్మకు గేమ్ ప్లాన్ మీద పూర్తి స్పష్టత ఉందనీ, అనారోగ్యం పాలవ్వకముందు అతను అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడని కోటక్ గుర్తుచేశారు. టీ20 క్రికెట్‌లో 10 బంతుల్లో 30 పరుగులు చేయడం కూడా చాలా కీలకమని, అభిషేక్ అటాకింగ్ మోడ్‌లో ఉండటమే జట్టుకు ప్లస్ పాయింట్ అని కోచ్ పేర్కొన్నారు. ఒకటి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైనంత మాత్రాన ఆడే పద్ధతిని మార్చుకోవాల్సిన అవసరం లేదని, పిచ్ స్వభావం మరియు పరిస్థితులను బట్టి ప్రణాళికలు మారుస్తామని తెలిపారు. మొత్తానికి సూపర్ 8లో కూడా అభిషేక్ శర్మ తనదైన శైలిలో విరుచుకుపడతాడని మేనేజ్మెంట్ గట్టి నమ్మకంతో ఉంది.



# జమ్మూ కశ్మీర్ రంజీ టీమ్ చరిత్ర

- తొలిసారి ఫైనల్ చేరిన జట్టు
- 67 ఏళ్లలో ఇదే తొలిసారి..!

జమ్మూ కశ్మీర్ రంజీ టీమ్ చరిత్ర సృష్టించింది. 67 ఏళ్ల రంజీ ట్రోఫీ క్రికెట్ చరిత్రలో తొలిసారి ఫైనల్ చేరింది. రంజీ ట్రోఫీ 2025-26 సీజన్‌లో భాగంగా బెంగాల్‌తో జరిగిన సెమీఫైనల్లో సమష్టిగా రాణించిన జమ్మూ కశ్మీర్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 328 పరుగులు చేసింది. సుదీప్ కుమార్ ఘూరమి(146) సెంచరీతో ఆకట్టుకున్నాడు. అనంతరం జమ్మూ కశ్మీర్ తొలి ఇన్నింగ్స్‌లో 302 పరుగులకు ఆలౌటైంది. భారత పేసర్ మహమ్మద్ షమీ(8/90) కెరీర్ బెస్ట్ ప్రదర్శన కనబర్చాడు. అబ్దుల్ సమద్(82), పరాస్ డోగ్రా(58) హాఫ్ సెంచరీలతో రాణించారు.అయితే రెండో ఇన్నింగ్స్‌లో బెంగాల్ 99 పరుగులకే కుప్పకూలింది. షాబాజ్ అహ్మద్(24) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. జమ్మూ కశ్మీర్ బౌలర్లు ఔకిబ్ నబీ(4/36), సునీల్ కుమార్(4/27) నాలుగేసి వికెట్లతో బెంగాల్ పతనాన్ని శాసించారు. యుద్వీర్ సింగ్ చరక్ 2 వికెట్లు పడగొట్టాడు. నాలుగో రోజు ఆటలో జమ్మూ కశ్మీర్ 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు చేసి విజయాన్నందుకుంది. అబ్దుల్ సమద్(30 నాటౌట్), శుభమ్ పుండిర్(27) రాణించారు. బెంగాల్ బౌలర్లలో ఆకాశ్ దీప్ మూడు వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ ఒక వికెట్ పడగొట్టాడు. మరో సెమీఫైనల్లో కర్ణాటక, ఉత్తరఖాండ్ తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో కర్ణాటక 770 పరుగుల ఆధిక్యంలో ఉంది.

# పాక్ హాకీ టీమ్ దయనీయ పరిస్థితి

- కన్నీటి పర్యంతమైన కెప్టెన్ షకీల్ బట్



ఓవైపు పాకిస్థాన్ క్రికెట్ టీమ్ పేలవ ప్రదర్శనతో సతమతమవుతుంటే మరోవైపు ఆ దేశ హాకీ టీమ్ దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఆస్ట్రేలియా పర్యటనను ముగించుకొని స్వదేశానికి చేరిన పాకిస్థాన్ హాకీ టీమ్ కెప్టెన్ షకీల్ బట్ కన్నీటి పర్యంతమయ్యాడు. లాహోర్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడిన షకీల్ బట్.. ఆస్ట్రేలియా పర్యటనలో తీవ్ర అవమానాలు ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేశాడు. పాకిస్థాన్ హాకీ ఫెడరేషన్ పాలనా వైఫల్యాలపై అసహనం వ్యక్తం చేశాడు. ఆస్ట్రేలియాలో వంటగదిని శుభ్రం చేయడంతో పాటు పాత్రలు కడగాల్సి వచ్చిందని చెప్పాడు. ఇలాంటి దయనీయమైన పరిస్థితుల్లో విజయాలు ఎలా సాధిస్తామని ప్రశ్నించాడు. ప్రస్తుత హాకీ పాలక వర్గంతో ముందుకు సాగలేమని స్పష్టం చేశాడు. ఆస్ట్రేలియా పర్యనటకు వెళ్లిన పాకిస్థాన్ హాకీ టీమ్‌కు సరైన వసతులు లభించలేదు. సిడ్నీ విమానాశ్రయంలో దిగిన పాక్ ఆటగాళ్లకు 13 గంటల పాటు ఆకలి, దప్పికలతో అలమటించారు. హోటల్‌కు వెళ్లగా.. ముందస్తు చెల్లింపులు జరగలేదని గదులు ఇచ్చేందుకు నిరాకరించారు. దాంతో పాక్ ఆటగాళ్లు ఆస్ట్రేలియా వీధుల్లో నిరాశ్రయులై తిరిగారు. అనంతరం వారికి బస లభించింది. ఈ ఘటన జరిగిన మరుసటి రోజే జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 3-2తో పాకిస్థాన్ చిత్తయ్యింది. ఆ తర్వాత జర్మనీతో జరిగిన మ్యాచ్‌లోనూ ఓటమిపాలైంది. పాకిస్థాన్ స్పోర్ట్స్ బోర్డు ఈ పర్యటన కోసం హాకీ ఫెడరేషన్‌కు సుమారు కోటి రూపాయలు వరకు కేటాయించింది. కానీ, నిధుల ఖర్చుపై అడ్మినిస్ట్రేషన్ స్పష్టత ఇవ్వలేదని షకీల్ బట్ తెలిపాడు. 13 రోజులు బస చేయాల్సిన చోట కేవలం 10 రోజులకే హోటల్ బుకింగ్ చేశారని, చివరి మూడు రోజులు చౌకైన హోటళ్లకు తరలించారని ఆరోపించాడు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన పాకిస్థాన్ ప్రధాని హెహబాజ్ షరీఫ్ సమగ్ర విచారణకు ఆదేశించారు. మీడియాతో మాట్లాడితే క్రమశిక్షణా చర్యల బెదిరింపులు ఉంటాయని తెలిసినా.. ఆస్ట్రేలియాలో పడ్డ అవమానాన్ని షకీల్ బట్ ధైర్యంగా బయటపెట్టాడు.

# భారీ స్కోర్ లక్ష్యంగా బరిలోకి టీమిండియా

టీ20 వరల్డ్ కప్ 2026లో విజయం సాధించేందుకు టీమిండియా ముందుగానే పక్కా ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో భారత్ అద్భుత విజయాలు నమోదు చేసింది. తొలి మ్యాచ్‌లో ఖూాను, రెండో మ్యాచ్‌లో నమీబియాను ఓడించిన భారత జట్టు, మూడో మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై ఘన విజయం సాధించింది. కొద్ది రోజుల్లోనే సూపర్-8 దశ ప్రారంభం కానుంది. సూపర్-8లో జట్లు రెండు గ్రూపులుగా విడగొట్టబడతాయి. గ్రూప్ స్టేజ్‌లో భారత్ చివరి మ్యాచ్ నెదర్లాండ్స్‌తో ఆడనుంది. ఈ మ్యాచ్‌కు ముందే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సూపర్-8 కోసం టీమిండియా పర్ఫెక్ట్ ప్లేయింగ్ ఎలెవన్‌ను సిద్ధం చేశారని సమాచారం. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం నీలి జెండాలతో నిండిపోనుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. భారత్ ఈ మ్యాచ్‌ను తప్పకుండా గెలిచి, బోర్డుపై భారీ స్కోర్ నమోదు చేయాలనే లక్ష్యంతో బరిలోకి దిగనుంది. హోం గ్రౌండ్‌లో నెదర్లాండ్స్‌ను ఓడించి సెమీఫైనల్ దిశగా బలమైన అడుగు వేయాలని టీమిండియా భావిస్తోంది. వర్షం అంతరాయం లేకుండా మ్యాచ్ జరిగితే, క్రికెట్ అభిమానులకు హై-వోల్టేజ్ డ్రామా చూడడానికి సిద్ధంగా ఉంది. ఈ మ్యాచ్ అనంతరం ఫిబ్రవరి 21 నుంచి సూపర్-8 పోరాటాలు మొదలవుతాయి. 21న జరిగే సూపర్-8 మ్యాచ్‌కు ఇంకా అర్హత సాధించిన జట్టు ఖరారు కాలేదు. అయితే ఫిబ్రవరి 22న ఇంగ్లాండ్ వర్సెస్ శ్రీలంక, భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మ్యాచ్‌లు ఫిక్స్ అయ్యాయి. ఈ కీలక దశకు ముందు, టీమిండియా తమ లోపాలపై పని చేసి సూపర్-8కు మరింత బలంగా సిద్ధమవుతోంది. ముఖ్యంగా దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లో మెరుగైన ప్రదర్శన లక్ష్యంగా ప్రాక్టీస్ చేస్తోంది. సూపర్-8లో భారత్ తొలి మ్యాచ్ దక్షిణాఫ్రికాతో ఉంటుంది. ఓపెనింగ్ జోడీగా ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మలు బరిలోకి దిగే అవకాశం ఉంది. మూడో స్థానంలో తిలక్ వర్మ బ్యాటింగ్ చేయనున్నాడు. తొలి మ్యాచ్‌లో దూకుడుగా ఆడినప్పటికీ 25 పరుగులకే ఔట్ అయ్యాడు. రెండో, మూడో మ్యాచ్‌ల్లో కూడా అతడు 25 పరుగులే చేయగలిగాడు. నాలుగో స్థానంలో ఎప్పటిలాగే టీమిండియా నాయకుడు సూర్యకుమార్ యాదవ్ కనిపించనున్నాడు. తొలి మ్యాచ్‌లో అతని కెప్టెన్సీ ఇన్నింగ్స్ జట్టుకు విజయం అందించింది. అతని 84 పరుగుల ఇన్నింగ్స్‌ను అభిమానులు చాలా కాలం గుర్తుంచుకుంటారు. ఐదో స్థానంలో శివమ్ దూబే ఆడనున్నాడు. ఆరవ స్థానంలో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఉండగా, ఏడో స్థానంలో అక్షర్ పటేల్ కనిపిస్తాడు. బౌలింగ్ విభాగంలో అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా వేగబౌలింగ్




# టీ20 వరల్డ్ కప్ నుంచి మతీషా పతిరానా అవుట్



శ్రీలంక క్రికెట్ జట్టుకు, ఐపీఎల్ ఫ్రాంచైజీ కోల్‌కతా నైట్ రైడర్స్‌కి భారీ షాక్ తగిలింది. శ్రీలంక స్టార్ పేసర్, బేబీ మలింగగా పిలవబడే మతీషా పతిరానా గాయం కారణంగా టీ20 వరల్డ్ కప్ 2026 నుంచి దాదాపుగా నిష్క్రమించాడు. కేవలం శ్రీలంకకే కాకుండా, అతన్ని భారీ ధరకు కొనుగోలు చేసిన కేకేఆర్‌కు కూడా ఇది పెద్ద తలనొప్పిగా మారింది. టీ20 వరల్డ్ కప్ గ్రూప్ స్టేజ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో పతిరానా గాయపడ్డాడు. తన మొదటి ఓవర్ (ఇన్నింగ్స్ 3వ ఓవర్) వేస్తున్న సమయంలో, నాలుగో బంతి వేసిన వెంటనే ఎడమ కాలి హామ్‌స్ట్రింగ్ నొప్పితో మైదానంలోనే కుప్పకూలాడు. నొప్పితో విలవిలలాడిన పతిరానాను ఫిజియోలు మైదానం వెలుపలికి తీసుకెళ్లారు. ఆ ఓవర్‌లోని మిగిలిన రెండు బంతులను కెప్టెన్ దసున్ శనక పూర్తి చేయాల్సి వచ్చింది.తాజా సమాచారం ప్రకారం.. పతిరానా కనీసం 3 నుంచి 4 వారాల పాటు ఆటకు దూరమయ్యే అవకాశం ఉంది. దీనివల్ల శ్రీలంక సూపర్-8 రౌండ్‌కు అర్హత సాధించినప్పటికీ, పతిరానా అందుబాటులో ఉండకపోవచ్చు. అతని స్థానంలో దిల్షాన్ మధుశంక లేదా బినుర ఫెర్నాండో జట్టులోకి వచ్చే అవకాశం ఉంది.

# ఆకాశమే హద్దుగా చెలరేగిన సాహిబ్‌జాదా ఫర్హాన్

టీ20 వరల్డ్ కప్ 2026 రసవత్తరంగా సాగుతోంది. నమీబియాతో జరిగిన కీలక పోరులో పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. పసికూన బౌలింగ్‌ను చీల్చి చెండాడుతూ కెరీర్‌లో మొట్టమొదటి అంతర్జాతీయ టీ20 సెంచరీని నమోదు చేశాడు. కేవలం 57 బంతుల్లోనే 11 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో వంద మార్కును అందుకున్న ఫర్హాన్, ఈ క్రమంలో టీమిండియా స్టార్ బ్యాటర్ ఈషాన్ కిషన్‌ను వెనక్కి నెట్టి సరికొత్త రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. మ్యాచ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన ఫర్హాన్.. చివరి వరకు నాటౌట్‌గా నిలిచి 58 బంతుల్లో 100 పరుగులు పూర్తి చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 172.4గా నమోదైంది. గతంలో అతని అత్యుత్తమ స్కోరు 80 పరుగులు కాగా, ఇప్పుడా రికార్డును అధిగమించాడు.



# మళ్లీ తెరపైకి శివాజీ-లయ జోడీ..



## మార్చి 6న 'సాంప్రదాయిని సుప్పినీ సుద్దపూసని'

ఒకప్పుడు తమ నటనతో తెలుగు ప్రేక్షకులను ఎంతగానో అలరించిన నటుడు శివాజీ, లయల జోడీ చాలా కాలం తర్వాత మళ్లీ వెండితెరపై సందడి చేయబోతోంది. వీరిద్దరూ ప్రధాన పాత్రలలో నటిస్తున్న కొత్త చిత్రం 'సాంప్రదాయిని సుప్పినీ సుద్దపూసని'. ఈ సినిమా మార్చి 6న థియేటర్లలో విడుదల కానున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.కుటుంబం, పరిస్థితులు, నేరం, ఇన్వెస్టిగేషన్ అనే అంశాలతో సినిమా గ్రిప్పింగ్‌గా సాగుతుందని మేకర్స్ తెలిపారు. ఆద్యంతం వినోదంతో పాటు ఉత్కంఠను కూడా పంచేలా ఈ చిత్రం ఉండబోతోందని స్పష్టమవుతోంది.ఈ సినిమాకు మరో ప్రత్యేకత ఏమిటంటే, నటుడు శివాజీనే స్వయంగా నిర్మాతగా వ్యవహరించడం. శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆయనే ఈ చిత్రాన్ని నిర్మించారు. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అలీ, ధన్‌రాజ్, ప్రిన్స్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. రంజిన్ రాజ్ సంగీతం అందిస్తున్నారు. చాలా ఏళ్ల తర్వాత శివాజీ-లయల కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.

# ది కేరళ స్టోరీ సీక్వెల్..ట్రైలర్ విడుదల

## సంచలనం సృష్టిస్తున్న ట్రైలర్




2023లో బాక్సాఫీస్ వద్ద వివాదాలు సృష్టించిన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్‌గా 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, తాజాగా చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేయగా.. ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో పెను దుమారం రేపుతోంది. మొదటి భాగం కంటే ఈ సీక్వెల్ మరింత వివాదాస్పదంగా, అత్యంత తీవ్రమైన అంశాలతో రూపొందినట్లు ట్రైలర్ చూస్తుంటే స్పష్టమవుతోంది. రాబోయే 25 ఏళ్లలో భారత్ ఇస్లామిక్ రాజ్యంగా మారుతుంది అనే వివాదాస్పద డైలాగ్‌తో ఈ ట్రైలర్ ప్రారంభంకాగా.. ఈసారి దర్శకుడు కామాఖ్య నారాయణ్ సింగ్ కథను కేవలం కేరళకే పరిమితం చేయకుండా.. రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్నట్లు చెబుతున్న బలవంతపు మత మార్పిడిలు, లవ్ జిహాద్ వంటి అంశాలను ఇందులో చూపించారు. నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించిన ఈ చిత్రంలో గతంలో నటించిన అదా శర్మ స్థానంలో ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రలు పోషించారు. మత మార్పిడికి నిరాకరించిన యువతులను చిత్రహింసలకు గురిచేయడం, బలవంతంగా గొడ్డు మాంసం తినిపించడం వంటి కఠినమైన దృశ్యాలను మేకర్స్ ఈ ట్రైలర్‌లో పొందుపరిచారు.

# గ్లోబల్ స్టార్ కాబోతున్న ప్రియమణి!



టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు వెళ్లిన ప్రియమణి... పలు వెబ్ సిరీస్ లలో కూడా నటిస్తూ బిజీగా ఉంటోంది. ఇప్పుడు హాలీవుడ్ మూవీలో నటించేందుకు సిద్ధమవుతోంది. ఇండో-అమెరికన్ చిత్రంలో ప్రియమణి ప్రధాన పాత్రకు ఎంపికయింది. బాలీవుడ్ నటుడు మోహిత్ రైనాతో కలిసి ఆమె ఈ అంతర్జాతీయ చిత్రంలో నటించబోతోంది.హర్ష్ మహదేశ్వర్ దర్శకత్వం వహించనున్న ఈ సినిమాను అమెరికాకు చెందిన రెడ్ బైసన్ ప్రొడక్షన్స్, ముంబైలోని అజూర్ ఎంటర్టైన్మెంట్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా నిర్మాణ సంస్థలు అధికారికంగా ప్రకటించాయి.భారతీయ, అమెరికా సంస్కృతుల కలయికతో, ఒక వలస కుటుంబం ఎదుర్కొనే భావోద్వేగపూరిత ప్రయాణమే ఈ సినిమా కథాంశం. హాలీవుడ్ సూపర్ హిట్ సినిమాలకు పనిచేసిన అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు ఈ ప్రాజెక్ట్ కోసం పనిచేస్తుండటం గమనార్హం. ఈ సినిమా షూటింగ్ ఏప్రిల్ లో ప్రారంభం కానుంది.

# నువ్వే నా సపోర్ట్ సిస్టమ్...

## అర్ధాంగి సురేఖపై చిరంజీవి ఆసక్తికర పోస్ట్

మెగాస్టార్ చిరంజీవి తన భార్య సురేఖ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో ఒక హృద్యమైన పోస్ట్ చేశారు. ఆమె తన జీవితంలో ఎంత ముఖ్యమైనదో వివరిస్తూ, కొన్ని అరుదైన ఫోటోలను పంచుకున్నారు. తమ కుటుంబాన్ని ప్రేమతో కలిపి ఉంచే కేంద్రకం సురేఖేనని ఆయన అభివర్ణించారు. ముఖ్యంగా అన్ని సమయాల్లో తన సపోర్ట్ సిస్టమ్ సురేఖేనని గర్వంగా తెలిపారు.

"నా ప్రతి అడుగులో నా వెంట నడిచిన నా ప్రియమైన సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు.

1980 ఫిబ్రవరి 20న మన వివాహం జరిగిన రోజు నుంచి నువ్వే నాకు అతిపెద్ద బలం. ఈ రోజు (ఫిబ్రవరి 18) నీ పుట్టినరోజు, అలాగే మరికొద్ది రోజుల్లో రాబోతున్న మన పెళ్లి రోజును జరుపుకుంటున్న ఈ సమయంలో నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది.మా కుటుంబానికి నువ్వే కేంద్రకం. అందరినీ ప్రేమతో కలిపి ఉంచే శక్తివి నువ్వు. నా కుటుంబ సభ్యులను నీ సొంతవాళ్లుగా భావించావు, ప్రతి క్షణం వారికి అండగా నిలబడ్డావు. మా అమ్మానాన్నలు నిన్ను ఎంతగానో ప్రేమించినట్టే, నువ్వు కూడా వారికి నిజమైన కూతురివి అయ్యావు.నా విజయం వెనుక రహస్యం ఏంటని ఎవరైనా నన్ను అడిగితే, అది నా ప్రతిభో, కష్టమో కాదు, "అది నువ్వే" అని చెబుతాను. ఎందుకంటే, నువ్వు అన్ని బాధ్యతలను మౌనంగా మోయడం వల్లే నేను నా వృత్తి మీద పూర్తిగా దృష్టి పెట్టగలిగాను.ప్రతి కష్టంలో, ప్రతి వేడుకలో మనందరినీ కలిపి ఉంచేది నువ్వే. నువ్వు కేవలం నా భార్యవి మాత్రమే కాదు, నా బలం, నా సపోర్ట్ సిస్టమ్, నా శాంతి. నీ పుట్టినరోజున, మన పెళ్లిరోజు దగ్గర పడుతున్న సందర్భంగా మనస్ఫూర్తిగా ఒకటి చెప్పాలనుకుంటున్నాను - ఈ రోజు నేను ఇలా ఉన్నానంటే దానికి కారణం నువ్వే. ఎప్పటికీ ప్రేమతో..." అంటూ చిరంజీవి ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా కొన్ని ఆసక్తికర ఫొటోలను కూడా పంచుకున్నారు.



# నిర్మాతకు విలువ లేదు



## ప్రస్తుతం నిర్మాతల పరిస్థితిపై దిల్ రాజు ఆసక్తికర వ్యాఖ్యలు

నిర్మాతకు ఈరోజుల్లో విలువ లేదని ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు అన్నారు. నిర్మాత అంటే 'ఇచ్చేవాడు' అని, కానీ ఇప్పుడు ఇచ్చిన వారిని శాసించే స్థాయిలో పరిశ్రమ ఉందని అన్నారు. సీనియర్ ప్రొడ్యూసర్ అట్లూరి పూర్ణచంద్రరావుకు సంబంధించి ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తాను చిత్ర పరిశ్రమలోకి వచ్చిన తర్వాత పూర్ణచంద్రరావు కొన్ని సినిమాలనే నిర్మించారని అన్నారు.తన 'దిల్' చిత్రాన్ని హిందీలో తీస్తానని, హక్కుల గురించి పూర్ణచంద్రరావు తనను అడిగారని గుర్తు చేసుకున్నారు. ఆయన నిర్మిస్తానంటే హక్కులు ఉచితంగా ఇస్తానని చెప్పానని తెలిపారు. 87 చిత్రాలను నిర్మించిన అట్లూరి సమర్పణలో తాను ఒక సినిమాను నిర్మిస్తానని ప్రకటించారు. విలువలతో కూడిన చిత్రాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

# రుక్మిణీ బాలీవుడ్ లో బ్యాక్ టూ బ్యాక్!



రుక్మిణీ వసంత్ సౌత్ ఇండస్ట్రీలో మారుమ్రోగుతోన్న పేరు ఇది. -కాంతార చాప్టర్ వన్- లో కనకవతి పాత్రతో అమ్మడు ఊహించని రేంజ్ లో కనెక్ట్ అయింది. అందం, అభినయంతో తెలుగు ఆడియన్స్ కు మరింత దగ్గరైంది. అంతేనా వరుసగా పాన్ ఇండియా చిత్రాలకు కమిట్ అవుతూ అంతకంతకు సంచలనం అవుతోంది. రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తోన్న -టాక్సిక్- లో అమ్మడు కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తోన్న మరో పాన్ ఇండియా చిత్రం -డ్రాగన్- లోనూ ఛాన్స్ అందుకుంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తోన్నఈ యాక్షన్ థ్రిల్లర్ పై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు. మరిన్ని కొత్త ప్రాజెక్ట్ లు అందుకుంటుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. టాలీవుడ్ సీనియర్ హీరోలకు అమ్మడు పర్ఫెక్ట్ ఛాయిస్ గా నెట్టింట వైరల్ అవుతోంది. తెలుగులో ఒక్క సినిమా కూడా చేయకుండా ఓరేంజ్ లో పాపులారిటీ సంపాదించింది. స్ట్రెయిట్ చిత్రంతో హిట్ అందుకుంటే రెట్టింపు క్రేజ్ తో దూసుకుపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదే ఊపులో రుక్మిణీ బాలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతోంది. కార్తీక్ ఆర్యన్ హీరోగా -కిల్- ఫేం నిఖిల్ నగేష్ ఓ చిత్రం తెరకెక్కించడానికి రెడీ అవుతున్నారు. ఇందులో కార్తీక్ కి జోడీగా రుక్మిణీ వసంత్ ను తీసుకుంటున్నట్లు వార్తలొస్తున్నాయి.ఇదొక ఇంటెన్స్ యాక్షన్ రొమాంటిక్ డ్రామాగా రూపొందుతుంది. టి సిరీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. వాస్తవానికి ఇదే చిత్రంలో హీరోయిన్ గా అలియాభట్ ను తీసుకోవాలనుకున్నారు. ఆమె తో డిస్కషన్ కూడా జరిగింది. కానీ అలియా బిజీ షెడ్యూల్ కారణంగా నో చెప్పింది. దీంతో బాలీవుడ్ హీరోయిన్లు అందర్నీ పక్కన బెట్టి సౌత్ భామ వైపు చూసారు. అలా రుక్మిణికి ఛాన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. అంతేనే ఈ ప్రాజెక్ట్ ప్రపోజల్ దశలో ఉండగానే -ప్రళయ్- ఓ జోంబీ చిత్రంలోనూ ఛాన్స్ అందుకుందనే వార్త వైరల్ గా మారింది. రణ వీర్ సింగ్ కథానాయకుడిగా జై మెహతా దర్శకత్వంలో ఈ చిత్రానికి సంబంధించి ప్రణాళిక సిద్దమవుతోంది. ఇందులోనూ హీరోయిన్ గా రుక్మిణీ వసంత్ అయితే బాగుంటుందని భావిస్తున్నారుట. ఈ ఛాన్స్ గనుక రుక్మిణీ అందుకోగలిగితే అమ్మడి కెరీర్ కు మరో టర్నింగ్ పాయింట్ గా నిలుస్తుంది. ప్రస్తుతం బాలీవుడ్ హీరోల్లో రణవీర్ సింగ్ టాప్ లో కొనసాగుతున్నాడు. -ధురంధర్- విజయంతో అతడి రేంజ్ రెట్టింపు అయిన క్రమంలో అతడితో నటిం చడానికి ఎంతో మంది బాలీవుడ్ భామలు పోటీ పడుతున్నారు. ఇందులో సీనియర్ భామలు కూడా ఉన్నారు. వారెవరికీ రాని గొప్ప అవకాశం రుక్మిణీ వసంత్ కి వస్తున్నట్లే.